క్లుప్తంగా

రైతుబజారులో టమాటా కిలో రూ.50



మైలవరం: స్థానిక రైతు బజారులో టమాటా కిలో రూ.50 చొప్పున విక్రయాలను మంగళవారం ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ మార్కెట్‌లో టమాటా ధర అధికంగా ఉండటంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం స్పందించి పేదలు, మధ్యతరగతి ప్రజలకు టమాటా అందుబాటులో లభించే విధంగా సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యుడు తిరుపతిరావు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలి



ఇబ్రహీంపట్నం: విజయవాడలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న ఉద్యోగులు, కార్మికుల రాష్ట్రస్థాయి సదస్సు విజయవంతం చేయాలని ఏపీ విద్యుత్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీటీపీఎస్ ప్రధాన గేటు వద్ద మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎన్టీటీపీఎస్‌లోని కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగుల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. విజయవాడ సదస్సుకు అన్ని యూనియన్ల నుంచి తరలిరావాలని పిలుపునిచ్చారు. వివిధ యూనియన్ల నాయకులు వాసుదేవన్, ఏసోబు, ఎం.మోహనరావు, జాన్‌రాజు, పాల ప్రసాదరావు, మల్లికార్జునరావు, చంద్రశేఖర్, రవీంద్రకుమార్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో డ్రెయినేజీ పనులు ప్రారంభం



పొందుగల(మైలవరం): మైలవరం మండలం పొందుగల, అనంతవరం గ్రామాల్లో మండల పరిషత్ నిధులు రూ.10 లక్షలు అంచనాలతో నూతన డ్రెయినేజీ నిర్మాణ పనులు ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి, సర్పంచ్ కోటమ్మతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ తమ గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాడ్మింటన్‌లో ఫార్మశీ విద్యార్థుల ప్రతిభ



లబ్బీపేట(విజయవాడతూర్పు): కృష్ణాజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 ,17 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో తమ కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనపర్చారని కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ సునీత తెలిపారు. మహిళల డబుల్స్‌లో ఎం.సాయిసౌమ్య, కె.జోషితలు ద్వితీయ స్థానం సాధించారన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినులకు మంగళవారం అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

30న అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసు

ఉయ్యూరు: స్థానిక ఆర్టీసీ డిపో నుంచి ఈ నెల 30వ తేదీన అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసు బయలుదేరుతుందని డిపో మేనేజర్ కేఎస్ఆర్‌కే ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన వివరాలు తెలుపుతూ 30వ తేదీ రాత్రి ఏడు గంటలకు డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని పేర్కొన్నారు. 31న కాణిపాకం, అనంతరం గోల్డెన్ టెంపుల్, ఆగస్టు 1న అరుణాచలం చేరుతుందని తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం కాంచీపురం, తిరుత్తణి కుమారస్వామి, కాళహస్తి అక్కడ నుంచి 2వ తేదీన ఉయ్యూరుకు చేరుతుందన్నారు. టికెట్ ధర రూ.3 వేలు, హాఫ్ టికెట్ రూ.2,250గా నిర్ణయించామన్నారు. వివరాలకు 7382893468లో సంప్రదించాలని సూచించారు.

దాసాంజనేయుడికి సిందూర పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం దాసాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. ఆలయ అర్చకులు స్వామికి ప్రీతికరమైన సిందూరం, ఆకుపూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి నాగినేని భవాని పర్యవేక్షించారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే సంక్షేమ పాలన



ఆగిరిపల్లి మండలం నరసింగపాలెంలో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



తిరువూరు మండలం రోలుపడిలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ఎమ్మెల్యేలు వెంకట ప్రతాప్ అప్పారావు, రక్షణనిధి

ఆగిరిపల్లి (నూజివీడు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమపాలన సాధ్యమని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ఆగిరిపల్లి మండలం ఈదులగూడెంలో రైతుభరోసా కేంద్ర భవనం, ఈదులగూడెంలో గ్రామ సచివాలయ భవనం, నర్సింగపాలెంలో రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించడంతో పాటు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకా ప్రతాప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులకు 1,129 సర్టిఫికెట్లను ఎమ్మెల్యే ప్రతాప్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. సీఎం జగన్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్వలేక టీడీపీ, జనసేన కలిసి కుట్ర చేస్తున్నాయన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు జగన్ వెంట నడవడం ఖాయమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. చంద్రబాబు చెప్పేవని మాయమాటలేనని, ప్రజలను మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్యని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు, ఎంపీపీ అనూష, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడునరసింహారావు, ఈదులగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, నర్సింగపాలెం సర్పంచ్ అనూష, సొసైటీ చైర్మన్ రామచంద్రరావు, నాయకులు హరిబాబు, భాస్కరప్రసాద్, వైస్ ఎంపీపీ సాంబశివరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసమే 'జగనన్న సురక్ష'

తిరువూరు: అర్హత కలిగి సంక్షేమ పథకాలకు నోచుకోని పేదల కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. తిరువూరు 12వ వార్డు సచివాలయంలో, రోలుపడి గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఇప్పటికి సుమారు ఐదు లక్షల మంది అర్జీదారులకు సురక్ష కార్యక్రమంలో ఉచితంగా ధ్రువపత్రాలను పంపిణీ చేసిన ఘనత ఏపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తహసీల్దారు సురేష్ బాబు, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, వార్డు కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, ఇనపనూరి చిన్నారి, ఏరువ ప్రకాష్‌రెడ్డి, మోదుగు ప్రసాద్, పరసా సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాపారావు, వేణుబాబు, చలమాల సత్యనారాయణ, బండి రవికుమార్, ముండ్లపాటి వెంకటరత్నం పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం పాటుపడుతున్న సీఎం

ఎమ్మెల్యే రక్షణనిధి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సూచించిన సామాజిక న్యాయం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణ నిధి అన్నారు. స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల పక్షపాతి జగన్‌ను అడుగడుగునా అడ్డుకోడానికి తెలుగుదేశం పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాజధాని ప్రాంత పేదలకు ఇళ్ల స్థలాలిస్తే కోర్టుల ద్వారా టీడీపీ అడ్డుపడుతోందన్నారు. ఆర్5 జోన్ పరిధిలో పేదలు ఉండరాదనే దురుద్దేశంతో టీడీపీ అడ్డుపడుతున్న విషయం ప్రజలు గమనిస్తున్నారన్నారు. తిరువూరు నియోజకవర్గంలో 77 సచివాలయాల పరిధిలో 80వేలకు పైగా ఇళ్లకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తాను వెళ్లినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రతి సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి రూ.20 లక్షల చొప్పున తిరువూరు నియోజకవర్గంలో రూ.15 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయని, వీటితో రహదారుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. సమావేశంలో తిరువూరు జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, విస్సన్నపేట ఎంపీపీ మెర్సీ వనజాక్షి, నగర పంచాయతీ వార్డు వైస్ చైర్‌పర్సన్ వెలుగోటి విజయలక్ష్మి, కౌన్సిలర్లు వెంకటరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శ్రీనివాసరావు, ప్రసాద్, దుర్గారావు, సత్యనారాయణ, ఆదినారాయణ, సత్యనారాయణ, రాణి పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

ఏ.కొండూరు: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని డీవైఈఓ కేవీఎస్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని చీమలపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులందరికి జగనన్న విద్యా కానుక కిట్లు అందించాలని, నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ విద్య సంవత్సరానికి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరుశాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎం.రాజశేఖర్, ఎంఈఓ-2 కేశవరావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం జయరాం పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో అనేక కుటుంబాలకు మేలు



అక్కపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువీకరణ పత్రాల పంపిణీ



గంపలగూడెం మండలం ఊటుకూరులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న అధికారులు



కోడూరులో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ

కొటికలపూడి(ఇబ్రహీంపట్నం): ప్రభుత్వం తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతి కుటుంబానికీ మేలు జరుగుతుందని ఎంపీపీ పాలడుగు జోత్స్న అన్నారు. కొటికలపూడిలో సర్పంచ్ రెంటపల్లి నాగరాజు అధ్యక్షతన మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇంటి వద్దకు వచ్చి అర్హులకు ధ్రువీకరణపత్రాలు అందించడం చరిత్రలో లేదన్నారు. వైస్ ఎంపీపీ నాగమణి, ఎంపీడీఓ రామకృష్ణనాయక్, డిప్యూటీ తహసీల్దార్ మహేష్ పాల్గొన్నారు.

అక్కపాలెంలో..

తిరువూరు: మండలంలోని అక్కపాలెంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గద్దల భారతి, ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటనరసమ్మలు పలువురికి ధ్రువపత్రాలు పంపిణీచేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలు తీర్చేందుకే..

ఊటుకూరు/కొణిజెర్ల(గంపలగూడెం): సమస్యల పరిష్కరించి ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్లను అందజేసేందుకే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తోందని గంపలగూడెం తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. గంపలగూడెం మండలం ఊటుకూరు-1, కొణిజెర్ల సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, సర్పంచ్ రేణుక పాల్గొన్నారు.

కొణిజెర్లలో..

మండలంలోని కొణిజెర్ల సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపులో 976 సర్టిఫికెట్లును ఎంపీటీసీ సభ్యురాలు రాధమ్మ, ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి పంపిణీ చేశారు.

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సచివాలయాల జిల్లా అధికారి అనురాధ అన్నారు. స్థానిక సచివాలయం-2, సచివాలయం-4 వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి ధ్రువీకరణపత్రాలను అందజేశారు. ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

కోడూరులో..

కోడూరు(ఏకొండూరు): కులమతాలు, పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. సచివాలయాల మండల కన్వీనర్ కాజా బ్రహ్మయ్యతో కలిసి కోడూరులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దార్ రోహిణిదేవి, సర్పంచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎ.కొండూరు: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని పోలిశెట్టిపాడు, కుమ్మరికుంట్ల గ్రామాలలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ధ్రువీకరణపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మహాలక్ష్మీ, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ రవికాంత్ పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అమలు చేస్తున్నారని ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని జనార్దనవరం సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఝాన్సీ, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణ, మండల ప్రత్యేక అధికారి నెహ్రూబాబు, ఎంపీడీఓ దుర్గాప్రసాదు, తహసీల్దార్ విశ్వనాథరావు పాల్గొన్నారు.

ముసునూరులో..

ముసునూరు: ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా పొందవచ్చని ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు డా.వరికూటి ప్రతాప్ పేర్కొన్నారు. ఎంపీడీఓ జి.రాణి అధ్యక్షతన గోపవరంలోని సచివాలయం -1 వద్ద జగనన్న సురక్ష కార్యక్రమ గ్రామ శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 929 ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్ రావు, స్థానిక సర్పంచ్ వాణి, తహసీల్దార్ సుధ పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో..


రెడ్డిగూడెం: మండలంలోని రుద్రవరం సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా గ్రామ, వార్డ్ సచివాయాల నోడల్ అధికారి కే. అనురాధ మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విష్ణు ప్రసాద్, సర్పంచ్ చాందీ పాల్గొన్నారు.




ఎ.కొండూరు మండలంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు




విస్సన్నపేటలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న అనురాధ, ప్రజాప్రతినిధులు



జనార్దనవరంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దేశిరెడ్డి



గోపవరంలో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



రుద్రవరంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అనురాధ

ఓటర్ల జాబితా సక్రమంగా తయారు చేయాలి



సమావేశంలో పాల్గొన్న జెడ్పీ సీఈఓ జ్యోతిబసు, తహసీల్దారు శ్రీనివాస్

మైలవరం: నియోజకవర్గంలో ఎన్నికల సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఓటర్ల జాబితా పక్కాగా సక్రమంగా తయారు చేయాలని జెడ్పీ సీఈఓ జ్యోతిబసు తెలిపారు. మైలవరం తహసీల్దారు కార్యాలయంలో అన్ని రాజ కీయ పార్టీల నాయకులతో మంగళవారం రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్ల లిస్టులు తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులు రాజకీయ నాయకులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు. బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్లిన వారి, ఎవరైనా మృతి చెంది ఉంటే వారి పేర్లు తొలగించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు ముత్యాల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జీ. వెంకట్రావు, బీజేపీ, టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మహోన్నత నటశిఖరం ఎస్వీఆర్



ఎస్వీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన హజరత్తయ్య గుప్తా తదితరులు

విజయవాడకల్చరల్: మహోన్నత నట శిఖరం ఎస్వీ రంగారావు అని న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. భగవాన్ శరణం కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం సినీనటుడు, నిర్మాత, దర్శకుడు ఎస్వీ రంగారావు 49వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గుప్తా మాట్లాడుతూ నడిచే నట శిఖరం ఎస్వీ రంగారావు అని అభివర్ణించారు. ఆయన పోషించినన్ని విభిన్న పాత్రలు మరే నటుడూ పోషించలేదన్నారు. భగవాన్ శరణం కల్చరల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ మాట్లాడుతూ 1918వ సంవత్సరంలో నూజివీడులో జన్మించారని, 1946వ సంవత్సరం వరూధిని చిత్రం ద్వారా సినీ రంగ ప్రవేశం చేశాడని చనిపోయేంత వరకూ నటిస్తూనే ఉన్నారని తెలిపారు. ఎస్వీఆర్ విగ్రహానికి ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో రంగస్థల ప్రముఖులు ఆచంట బాలాజీ నాయుడు, కొర్రపాటి వెంకట నారాయణ శర్మ, మద్దాల ఉదయ భాను, పీవీఎల్ నృసింహం, పిలకా విశ్వనాథం, సూర్యనారాయణ మూర్తి, సాంబశివరావు పాల్గొన్నారు.

● ఇంటిముందుకే వైద్యం



విజయవాడ శివారులోని నైనవరం గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ (ఎఫ్‌పీసీ)లో వైద్యం అందించేందుకు 104 వాహనంలో వైద్యసిబ్బంది వెళ్లి గ్రామస్తులకు వైద్య సేవలందించారు. ఆ గ్రామానికి చెందిన ఓ మహిళకు డాక్టర్ శ్వేత వైద్య పరీక్షలు నిర్వహించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

అన్ని వర్గాలకు ఆర్టీసీ సేవలు

ఆర్టీసీ జోన్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి



వణుకూరు జెడ్పీ పాఠశాల వరకు ఆర్టీసీ సర్వీస్ పొడిగించి, ప్రారంభిస్తున్న తాతినేని పద్మావతి

పెనమలూరు: ఆర్టీసీ బస్సులు అన్నివర్గాల ప్రజలకు, అన్ని ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నాయని ఆ సంస్థ జోన్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి అన్నారు. వణుకూరు గ్రామానికి వచ్చే 121రూట్ బస్సును విద్యార్థుల కోసం వణుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు పొడిగించి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రజల అవసరాల దృష్ట్యా ఆర్టీసీ సేవలు మరింత విస్తృతం చేస్తున్నామని తెలిపారు. ఉదయం 8.15 గంటలకు, సాయంత్రం 4 గంటలకు పాఠశాల వరకు ఆర్టీసీ బస్సు వస్తుందని, విద్యార్థులు బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి గద్దల రాజా, పెనమలూరు సొసైటీ అధ్యక్షుడు వేమూరి రాజా, వైఎస్సార్ సీపీ నేత వల్లే నరసింహారావు, గవర్నర్‌పేట డిపో మేనేజర్, పలువురు పాల్గొన్నారు.

మారెమ్మ దేవస్థానంలో ధర్మపథం కార్యక్రమం

పుట్రేల(విస్సన్నపేట): మండలంలోని పుట్రేల గ్రామంలో ఉన్న మారెమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో ధర్మపథం కార్యక్రమంలో భాగంగా నైమిశారణ్య పీఠాధిపతులు, హిందూ ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపకులు బాల బ్రహ్మానంద సరస్వతి వారి ప్రవచనాల కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోటగిరి వెంకటసత్య శేష సునీల్‌కుమార్, ఆలయ ఈఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అసంపూర్తి నిర్మాణాలు పూర్తి చేసిన ఘనత వైఎస్సార్ సీపీదే

మైలవరం: టీడీపీ హయాంలో అసంపూర్తిగా వదిలేసిన నిర్మాణాలను పూర్తి చేసిన ఘనత వైఎస్సార్ ప్రభుత్వానిదేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాలా నారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో కనకదుర్గా ఫ్లైఓవర్ నుంచి ఎస్‌డీ ఫ్లైఓవర్, బెంజి సర్కిల్ మొదటి ఫ్లైఓవర్ పూర్తి చేసి రెండో ఫ్లైఓవర్ మొదలు పెట్టిన ఘనత వైఎస్సార్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత ప్రతిపక్ష నాయకులకు లేదని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపాలి

చాట్రాయి: ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపాలని వ్యవసాయ అధికారి బి.శివశంకర్ తెలిపారు. మండలంలోని జనార్దనవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు పంటలకు వినియోగించడంతో భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూసారం పెరిగి నాణ్యమైన పంటలను పండించుకోవచ్చని తెలిపారు.

ప్రకటన

[illegible] Shriram Finance Ltd. [illegible]

రాయపూడి శ్రీనివాసరావు
Enrolment Number: 1370/1987

ప్రకటన

[illegible]

చింతల వెంకటరెడ్డి, అడ్వకేట్
తిరువూరు
6.18-07-2023